ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి: 19 సంచిక : 141 శనివారం 24, జనవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# వ్యవసాయం...విజ్ఞానం

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**
**సూర్యాపేట పర్యటనలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**రైతులు, విద్యార్థులతో ముఖాముఖి**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి ..మిగతా 2లో

# సిట్ అధికారులకు స్వేచ్ఛ లేదు

**కేంద్రమంత్రి బండి సంజయ్**
**ఫోన్ ట్యాపింగ్ కేసులో**
**అధికారులపై ప్రభుత్వ పెద్దల ఒత్తిడి**
**కేటీఆర్, హరీశ్ రావు ఫోన్లు ట్యాప్**
**అయ్యాయని చెప్పేందుకే పిలుస్తున్నారా..?**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ అధికారుల విచారణ పక్కదారి పడుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ కేసు విషయంలో సిట్ విచారణ ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు. విచారణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సిట్ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలు చెప్పిన విధంగానే సిట్ అధికారులు వ్యవహరించాలని ఒత్తిడి పెరుగుతోందని కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్‌లోని అధికారులు చాలా నిజాయితీపరులు,, అనుభవజ్ఞులన్నారు. వారిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవన్నారు. కానీ కేసు విచారణలో వారికి ఎంత స్వేచ్ఛ నిచ్చారనే దానిపై అనుమానాలు వస్తున్నాయని అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లో ..మిగతా 2లో



# ఇక్కడ కేటీఆర్.. అక్కడ మిథున్

**తెలుగు రాష్ట్రాల్లో విచారణ కాక**
**ఒకే రోజు కీలక కేసుల్లో విచారణ పర్వం**
**ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్కంఠ**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు రెండు కీలక అంశాలు చోటు చేసుకున్నాయి. కేసులు వేరైనా.. దర్యాప్తు సంస్థలు వేరైనప్పటికీ.. రెండు కేసుల్లో ఇద్దరు కీలక నేతలకు విచారణకు హాజరయ్యారు. అమరావతిలో ఒకరు.. హైదరాబాద్ లో ఒకరు దాదాపు ఏడు గంటలకు పైగా విచారణను ఎదుర్కొన్నారు. రెండు రాష్ట్రాల్లో గత ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించిన నేతలు కావడంతో.. తాజా పరిణామాలు ఆసక్తిగా మారాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సిట్ ప్రశ్నించగా.. లిక్కర్ స్కామ్‌లో మిథున్ రెడ్డి విచారణ ఎదుర్కొన్నారు.

**అక్కడ సీఎంలు..**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు, కీలక మంత్రులు దావోస్‌లో పర్యటించారు. ఒకరోజు క్రితం వారంతా దావోస్ లో కలిసే ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఎవరికి వారుగానే అంతర్జాతీయ పరిశ్రమలతో చర్చలు జరిపారు. అదే టైంలో రాష్ట్రంలో రాజకీయ కాక పీక్స్‌కు చేరింది. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ..మిగతా 3లో



# అదో దండుపాళ్యం బ్యాచ్

**అసలు దొంగలంతా కేబినెట్ లోనే..**
**రేవంత్ ను వదిలిపెట్టం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరయ్యే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ సీరియస్ కామెంట్స్ చేశారు. కేబినెట్‌లో ఉన్నదంతా దండుపాళ్యం బ్యాచ్ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సాగుతున్న విచారణలపై సీరియస్ కామెంట్స్ చేశారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడానికే దుష్ప్రచారం చేస్తున్నారని అసలు దొంగలంతా కేబినెట్‌లో ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఇలా చేసిన రేవంత్ రెడ్డిని అసలు వదిలి పెట్టే ప్రసక్తి లేదని వార్నింగ్ ఇచ్చారు. గత పదిహేనేళ్లుగా రాష్ట్రం ..మిగతా 3లో

## మేం ఊరుకోం..

**సప్త సముద్రాల్లో అవతల దాక్కున్నా లాక్కొస్తాం**
**పోలీసు అధికారులకు హరీష్‌రావు వార్నింగ్**




# కేరళలో మార్పు అనివార్యం..

**గుజరాత్‌లోనూ బీజేపీ విజయం**
**ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ**
**కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల**
**అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని**
**కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన**
**ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య**

**తిరువనంతపురం, (ప్రజాస్వరం):**
గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ..మిగతా 2లో





# ట్యాపింగ్ ట్రాప్..?

**తుది నిర్ణయం ఎవరిది | కేసీఆర్ చుట్టూ ఉచ్చు**
**ఫోన్ ట్యాపింగ్ కేసులో మారుతున్న పరిణామాలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక దశకు చేరుతోంది. ఈ కేసులో కేసీఆర్ చుట్టూ బిగిస్తోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక బృందం కేసీఆర్ ను విచారించడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విచారించిన సిట్.. అంతకు ముందు ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణకు తీసుకున్నది. దీనిపై సిట్ చీఫ్ సజ్జనార్, దర్యాప్తు బృందం కీలక నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కేసు పురోగతిపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తారని తెలుస్తోంది.

**కేటీఆర్ విచారణ**
రాజకీయ రణరంగానికి కారణమైన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరుగుతోంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సిట్ అధికారులు విచారించారు. బుధవారం హరీష్‌రావును విచారించిన సిట్ గురువారం కేటీఆర్‌కు ..మిగతా 2లో

# రాజ్యాంగం ప్రకారమే ఫోన్ ట్యాపింగ్ పై విచారణ

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**
**ఈ కేసులో రాజకీయ కక్ష్య సాధింపు ధోరణి లేదు**
**తోడ బుట్టిన చెల్లెలే ఫోన్ ట్యాప్**
**చేశారని గగ్గోలు పెడుతోంది**
**దేశ భద్రతకు విఘాతం కలిగించే**
**శక్తులపైనే ట్యాపింగ్ ప్రయోగం**




# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. చట్టబద్ధమే

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే**
**ఈ కేసు అని ఆరోపణ**
**గతంలో ట్యాపింగ్‌ను సమర్థించిన రేవంత్**
**రెడ్డిని ఎందుకు విచారించడం లేదని ప్రశ్న**
**విచారణ పేరుతో వేధిస్తే అధికారులను**
**వదిలిపెట్టబోమని హరీశ్ రావు హెచ్చరిక**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. ఈ కేసులో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సిట్ విచారణకు హాజరైన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ అనేది నేరం కాదని, అది దేశ రక్షణ కోసం చేపట్టే చట్టబద్ధమైన ప్రక్రియ అని పేర్కొనడం ..మిగతా 2లో



# రాధాకిషన్ మిడిల్ ఎంట్రీ

**సమాధానాలు దాట వేసిన కేటీఆర్**
**అధికారులే చూసుకుంటారంటూ దాటవేత**
**వెంటనే రాధాకిషన్ రావును పిలిచిన సిట్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విచారిస్తున్న సమయంలో.. అనూహ్యంగా మరో వ్యక్తిని పిలిచారు. విచారణ మొదలుకాగానే.. కేటీఆర్ సమాధానాలు దాటవేసినట్లు సమాచారం. అయితే, అంతకు ముందే కొన్ని కీలక విషయాలు మాజీ డీసీపీ రాధాకిషన్ రావు నుంచి రాబట్టిన సిట్.. ఆ ప్రశ్నలు వేసినా ..మిగతా 3లో



# సిట్ విచారణలో ప్రభుత్వం జోక్యం ఉండదు

**ఎవరినీ ఎప్పుడు విచారించాలో**
**సిట్ పరిధిలోని అంశం**
**సిట్ ప్రశ్నలతో హరీశ్ మైండ్**
**బ్లాక్ అయింది**
**ఈటల జమున ఫోన్‌ను ట్యాప్**
**చేసి ఇబ్బందులుపెట్టారు**
**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**




www.prajaswaramdaily.com
WWW.PRAJASWARAMDAILY.COM

# కేరళలో మార్పు అనివార్యం..

**మొదటిపేజీ తరువాయి**



ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యానించారు.

# సిట్ అధికారులకు స్వేచ్ఛ లేదు

**మొదటిపేజీ తరువాయి**



ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. అసలు ఈ కేసులో హరీశ్ రావు, కేటీఆర్‌లు అందరి ఫోన్లను ట్యాపింగ్ చేశారని విచారణకు పిలిచారా..? లేక వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయని విచారిస్తున్నారా.. ? అనే విషయాన్ని సిట్ అధికారులు స్పష్టం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిరిసిల్ల వేదికగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని ఫోన్ ట్యాపింగ్ దందాకు తెరలేపారని ఆరోపించారు. కేసీఆర్ కూతురు కవితే.. తన ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. ట్యాపింగ్‌కి భయపడి ఓ ఏడాది హరీష్ రావు, కవిత దంపతులు కూడా ఫోన్లు వాడలేదని గుర్తు చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ మాటున రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇందులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రముఖ బిజినెస్‌మెన్లు, రాజకీయ నాయకులు, సినిమా సెలబ్రిటీలు, జడ్జీలు బాధితులు అని జగమెరిగిన సత్యం అన్నారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్లు ట్యాప్ చేయించిందని తెలిసినా.. ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును అరెస్ట్ చేసేందుకు ప్రభుత్వం ఎందుకు ధైర్యం చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సిట్ విచారణను ఎలా నమ్మమంటారు? ఇప్పటివరకు ఏం సాధించారో చెప్పాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం ఆయుధంగా వాడుకుంటోందని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో బిచ్చగాళ్లు కూడా.. వాట్సాప్ కాల్ మాట్లాడాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. ఈ కేసులో తనకు కూడా సిట్ నోటీసులు ఇచ్చి వాంగ్మూలం తీసుకుందని బండి సంజయ్ అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నారని మండిపడ్డారు.

# వ్యవసాయం...విజ్ఞానం

**మొదటిపేజీ తరువాయి**



మండలంలోని మట్టపల్లి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికరు. వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద వంద ఎకరాల్లో రూ. 150 కోట్లతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు. కోదాడ సమీపంలో రూ. 50 కోట్లతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయం, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో రూ. కోటితో యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, రూ. కోటితో నిర్మించతలపెట్టిన డార్మెటరీ భవనాలకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడారు. వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సౌభాగ్యమన్నారు. రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కాలేజీ, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు.
గంగ ,యమునా, సరస్వతి లాగే
కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ రైతులకు రూ. 2.47కోట్లు విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ పంపిణీ చేశారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ. 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో రూ. 89 కోట్ల చెక్కులు అందజేశారు.

**నదీ జలాల్లో తెలంగాణ హక్కులను పరిరక్షిస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ... నీటి వాటా సాధన కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ సహా మరెవరైనా సరే తెలంగాణ హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే గట్టిగా ప్రతిఘటిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు రూ. 50 లక్షలతో తెలంగాణఏపీల మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించినట్లు గుర్తు చేశారు. యాత్రికుల సౌకర్యార్థం భవిష్యత్తులో రూ. 80 కోట్లతో హుజుర్నగర్‌మట్టపల్లి రహదారి విస్తరణ పనులతో పాటు ఆలయ సన్నిధిలో డార్మిటరీ, వంటశాలా నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. చరిత్రాత్మక లక్ష్మీ నరసింహ స్వామి ప్రాశస్త్యాన్ని మరింత ఇనుమడింపచేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్,శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతీ, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, ఎస్.పి నరసింహ పాల్గొన్నారు.

# ట్యాపింగ్ ట్రాప్..?

**మొదటిపేజీ తరువాయి**

నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశించడంతో.. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి కేటీఆర్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను సిట్ బృందం వివిధ అంశాలపై ప్రశ్నలు వేసింది. ఇప్పటి వరకు పలువురిని విచారించిన సిట్.. వారిద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయన్ని క్వశ్చన్ చేసింది. ఈ కేసులో ఇది వరకే అధికారులు, ప్రజా ప్రతినిధులను సిట్ బృందం ప్రశ్నించింది. వారి నుంచి వాంగ్మూలాలను సేకరించింది. వాటి ఆధారంగానే కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఈ విచారణలో ఇద్దరు అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారు. సీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఆయన్ని ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది.
ఇక, శుక్రవారం ఉదయం నందిహిల్స్ నుంచి హరీష్‌రావుతో కలిసి కేటీఆర్ తెలంగాణ భవన్‌కు వచ్చారు. అక్కడ ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మహిళా నేతలు ఆయనకు తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం ఆయన ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. తననే టార్గెట్ చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దుష్ప్రచారం చేస్తోందని ఇప్పుడు జరుగుతున్నది అదేనంటూ విమర్శలు చేశారు. మీడియా సమావేశం తర్వాత హరీష్‌రావుతో కలిసి సిట్ కార్యాలయానికి కేటీఆర్ వచ్చారు. చాలా దూరంలో అందరి వాహనాలను పోలీసులు ఆపేశారు. కేవలం కేటీఆర్ హరీష్‌రావు వాహనాలను పీఎస్ వరకు అనుమతి ఇచ్చారు. పీఎస్ వరకు హరీష్‌రావుతో వచ్చిన కేటీఆర్ ఒక్కడినే విచారణకు అనుమతి ఇచ్చారు. విచారణ జరుగుతున్న టైంలోనే జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. తమను అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశాయి. ముందే తమను తమ నేతలను అడ్డుకోవడంపై మండిపడ్డాయి. అయినా పోలీసులు వారిని నియంత్రించి అక్కడి నుంచి పంపేశారు. ఇలాంటివి జరుగుతాయని ముందే గ్రహించిన పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విద్యార్థి నాయకులను ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని పలువురు లీడర్లను ఇంటి నుంచి రానీయలేదు.

**ఒకే ప్రశ్న.. పలు రకాలుగా..**

ప్రధానంగా కేసీఆర్ టార్గెట్ గా ఈ విచారణ సాగుతున్నట్లు అర్థమవుతోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తుది నిర్ణయం ఎవరిది..? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేయమని ఎవరు చెప్పారు.. అందులో మీ పాత్ర ఏమిటి..? అప్పటి సీఎం ఏమైనా ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారా..? దీనిపై తుది నిర్ణయం ఎవరు తీసుకున్నారు.. అనే ప్రశ్నలు కేటీఆర్ ముందు సిట్ టీం ఉంచినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎందుకంటే కేసీఆర్ చుట్టూూ ఉచ్చు బిగిస్తేనే.. ఆయనకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచేందుకు అనుమతి ఉంటుందని సిట్ భావిస్తున్నది.

**అదే కారణం..?**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరును ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధానంగా ప్రస్తావించడానికి కారణం నాడు జరిగిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం. అప్పట్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి కేంద్రంలో ఉన్న బీజేపీ నాయకులు ప్రణాళిక రూపొందించారని ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ విమర్శలు చేశారు. అంతేకాదు, ఒక ఆడియో కూడా విడుదల చేశారు. అయితే ట్యాపింగ్ వల్లనే ఈ ఆడియో బయటికి వచ్చిందని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఆడియోను ఎలా రికార్డ్ చేశారు? ఎక్కడి నుంచి వివరాలు సేకరించారు? అనే విషయాలను పోలీసులు రాబట్టారని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితులైన ప్రభాకర్ రావు, రాధా కిషన్ రావుతో పాటు పలువురు ఇచ్చిన స్టేట్మెంట్ల ప్రకారం కేసీఆర్ ను సిట్ విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది. నాడు కేసీఆర్ ఆరోపించిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్ ను కూడా పోలీసులు విచారించారు. ఆయన స్టేట్మెంట్ కూడా రికార్డ్ చేశారు. నందకుమార్ ఫోన్ ను ట్యాప్ చేయడం ద్వారానే.. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం నాడు కేసీఆర్ గుర్తించారని సిట్ భావిస్తోంది. అప్పట్లో ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ నిర్వహించిన విలేకరుల సమావేశం.. మీడియాలో ప్రసారమైన ఆడియో, వీడియో రికార్డులను కూడా ఇప్పటికే సేకరించింది. వీటి ఆధారంగానే నాటి మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. బీజేపీ నేతలను అడ్డంగా ఇరికించడానికి కేసీఆర్ ఆడియో టేపులను బయటపెట్టారు. అవే ఇప్పుడు ఆయనకు చిక్కులు తెచ్చాయని పొలిటికల్ సర్కిల్స్ లో నడుస్తోంది.




**ఇక మిగిలింది కేసీఆరే**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ బృందం కీలక విచారణ మొత్తం పూర్తి చేసింది. అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను విచారించిన తర్వాత హరీష్ రావు, కేటీఆర్ ను విచారణకు పిలిచారు. ముందు నుంచీ అప్పటి ఇంటలీజెన్సీ చీఫ్ ప్రభాకర్ రావుతో పాటు పలువు పోలీసులు చెప్పిన ఆన్సర్ కేవలం ఒక్కటే. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల ప్రకారమే తాము ట్యాపింగ్ చేశామని చెప్పుకొచ్చారు. దీనిలో భాగంగానే ఇప్పుడు సిట్ టీం.. కేటీఆర్ వరకూ వచ్చింది. కేటీఆర్ విచారణ తర్వాత కేసీఆర్ కు నోటీసులు ఇస్తారని టాక్.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. చట్టబద్ధమే

**మొదటిపేజీ తరువాయి**

కలకలం రేపుతోంది.
ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ అంశంపై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. "దేశ రక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు రహస్యంగా ఫోన్లను ట్యాప్ చేస్తారు. ఇది స్వాతంత్ర్యం రాకముందు నుంచే అమల్లో ఉన్న చట్టబద్ధమైన ప్రక్రియ. దేశ భద్రత కోసం ట్యాపింగ్ చేయవచ్చని గతంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ కూడా చెప్పారు" అని ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు.
గతంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం ట్యాపింగ్ తప్పు కాదని వ్యాఖ్యానించారని, మరి ఇప్పుడు ఆయనను ఎందుకు విచారించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసును వాడుకుంటోందని ఆయన ఆరోపించారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే ఆరోపణలపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నత పోలీస్ అధికారులను అరెస్ట్ చేశారు. కీలకమైన డేటాను ధ్వంసం చేయడం, ప్రైవేట్ వ్యక్తుల సంభాషణలను నిబంధనలకు విరుద్ధంగా వినడం వంటి అంశాలపై సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.
మరోవైపు ఈ కేసు విచారణను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైన కేసు అని, తమ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. విచారణ పేరుతో తమను ఇబ్బందులకు గురిచేసే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారు ఎక్కడున్నా పట్టుకొస్తామని ఆయన హెచ్చరించారు. మొత్తం మీద, సిట్ విచారణ వేగవంతం కావడం, బీఆర్ఎస్ నేతల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండటంతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.



# రాజ్యాంగం ప్రకారమే ఫోన్ ట్యాపింగ్ పై విచారణ


- **టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమర్ గౌడ్**
- **ఈ కేసులో రాజకీయ కక్ష్య సాధింపు ధోరణి లేదు**
- **తోడ బుట్టిన చెల్లెలే ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతోంది**
- **దేశ భద్రతకు విఘాతం కలిగించే శక్తులపైనే ట్యాపింగ్ ప్రయోగం**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజ్యాంగం ప్రకారం విచారణ జరుగుతోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కేసు విషయంలో రాజకీయ కక్ష్య సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవన్నారు. శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ కేసు విషయంలో సిట్ అధికారులు, ప్రభుత్వం వ్యక్తిగత హననం చేస్తున్నారని కేటీఆర్ చేస్తోన్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆత్మ పరిశీలన చేసుకోవాలని కేటీఆర్ కు హితవు పలికారు. ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే అని చెప్పారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. తోడ బుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటి వరకూ సమాధానం చెప్పలేదు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదన్నారు. అధికారులకు పరిమితులు ఉంటాయన్నారు. కానీ గత పాలనలో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని చెప్పారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే శక్తులపై మాత్రమే ట్యాపింగ్ చేస్తారని చెప్పారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుపుతున్నారని తనపై నిఘా పెట్టీ ట్యాపింగ్ చేశారని పార్టీ చీఫ్ ఆరోపించారు. అసలు రాజకీయాలకు సినీ తారలకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. అసలు సినీతారల ఫోన్ ట్యాప్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశరు. కల్వకుంట్ల కవితను తాను ఎప్పుడూ చెల్లెలుగా గౌరవిస్తానని చెప్పారు. వాటాల పంపకంలో తేడాతోనే కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు మూలం అని ఆరోపించారు. కవిత ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నాందుకు స్వాగతిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయంలో కేవలం మూడు నెలల్లో 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గడిచిన పదేండ్లలో కేసీఆర్ కుటుంబం అలీ బాబా 420 దొంగల మాదిరిగా రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. బీఆర్ ఎస్ ను స్టువర్ట్ పురం దొంగల బ్యాచ్ గా అభివర్ణించారు. కార్తీకదీపం గురించి తర్వాత.. ముందు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆగిపోకుండా చూసుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్‌ను ప్రశ్నించారు. బీజేపీ నేతల ఈడీ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# సిట్ విచారణలో ప్రభుత్వం జోక్యం ఉండదు



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ చేపడుతోన్న విచారణలో ప్రభుత్వం ఏ మాత్రం జోక్యం చేసుకోదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. ఎవరిని విచారించాలి, ఎప్పుడు పిలవాలి అనేది పూర్తిగా సిట్ అధికారుల పరిధిలోని అంశమని చెప్పారు. విచారణలో భాగంగా హరీష్ రావుకు అధికారులు చుక్కలు చూపించారని చెప్పారు. దీంతో ఆయన మైండ్ బ్లాంక్ అయి బయటకొచ్చి ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ లోని సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. ఎంపీ ఈటల రాజేందర్ ను బీఆర్ఎస్ నుంచి పంపించడం వెనుక కూడా ట్యాపింగ్ కుట్రే ఉందని బీర్ల ఐలయ్య ఆరోపించారు. ఈటల రాజేందర్ భార్య జమున ఫోన్‌ను సైతం ట్యాప్ చేసి, ఆ సమాచారంతోనే ఆయనను ఇబ్బందులకు గురిచేసి పార్టీ నుంచి పంపేశారని ఆరోపించారు. ఇంతటి అక్రమాలకు పాల్పడి కూడా, ఇప్పుడు కేటీఆర్ తానేదో ఘనకార్యం చేసినట్లుగా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా, పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు వచ్చినా బీఆర్ఎస్ నాయకులకు ఇంకా బుద్ధి రావడం లేదని చురకలంటించారు. అసెంబ్లీలో చర్చకు తోకముడిచిన బీఆర్ఎస్ నాయకులు, బయట మాత్రం పోరాట యోధులుగా ఫోజులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైన ఆ పాత్ర పోషించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. కేవలం అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కల్వకుంట్ల కుటుంబం ఎంతటి నీచానికైనా పాల్పడుతుందనడానికి ఈ ఉదంతం ఉదాహరణ అన్నారు. హరీష్ రావు ఆరడుగులు పెరిగాడు కానీ, ఆయన తెలివితేటలు మాత్రం మోకాలిలో ఉన్నట్లున్నాయని ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం స్వయంగా హరీష్ రావు ఫోన్‌తో పాటు ఆయన వ్యక్తిగత సహాయకుల ఫోన్లను కూడా ట్యాప్ చేసిందని ఆరోపించారు. ఆ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారంతోనే హరీష్ రావుకు గతంలో మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారన్నారు.

# అదో దండుపాళ్యం బ్యాచ్



మొదటిపేజీ తరువాయి

కోసం పని చేశాననని కేటీఆర్ చెప్పుకున్నారు. "నా ప్రాంతం కోసం మా నాయకులు మాకు ఏ బాధ్యత అప్పగించినా మేము శక్తి వంచన లేకుండా నిబద్ధతతో పనిచేశాం. మేము ఎప్పుడూ టైం పాస్ రాజకీయాలు చేయలేదు." అని అన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగానే ఎదుర్కొన్నామని ఎప్పుడూ వారి కుటుంబాన్ని రోడ్డుపైకి లాగలేదన్నారు. "ప్రత్యర్థుల కుటుంబాలను, పిల్లలను రాజకీయాల్లోకి లాగలేదు. ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టి వేధించలేదు. మా నాయకుడు కెసిఆర్ మేనిఫెస్టోలో చెప్పని హామీలను కూడా నెరవేర్చిన నాయకుడు. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్ ఇలా ఎన్నో గొప్ప కార్యక్రమాలు మేము ప్రజల కోసం చేశామని కేటీఆర్ అన్నారు. రెండేళ్లలో రాష్ట్రంలో పూర్తిగా పరిస్థితి దారుణంగా మారిపోయాయని కేటీఆర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రశ్నిస్తున్న వారిపై కేసులు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపించారు. "గత రెండేళ్లుగా చూస్తుంటే ఈ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిపోయింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే సత్తా ఈ ప్రభుత్వానికి లేదు. ఏదో రకంగా కాలక్షేపం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రోజుకో కొత్త డ్రామా ఆడుతున్నారు. అందులో భాగంగానే ఈ కాళేశ్వరం డ్రామా, గొర్రెల స్కామ్ డ్రామా, ఫార్ములా ఈ డ్రామా, ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతున్నారు." అని మండిపడ్డారు.

**నేను తప్పు చేయలేదు**

తాను ఎలాంటి తప్పు చేయలేదని కానీ తన వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేలా ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తన కుటుంబాన్ని రోడ్డుపైకి లాగారని ఆరోపించారు. "నా అంతరాత్మ సాక్షిగా చెబుతున్నాను నేను ఏనాడూ అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడలేదు. గత ఏడెనిమిది ఏళ్లుగా నా మీద తీవ్రమైన వ్యక్తిత్వ హననం జరుగుతోంది. నన్ను ఏదో డ్రగ్స్ కేసుల్లోనో, హీరోయిన్లతో సంబంధాలనో ఇరికించాలని చూశారు. నన్నే కాకుండా నా కుటుంబాన్ని, పిల్లలను కూడా మానసిక క్షోభకు గురి చేశారు. అయినా నేను ఎవరికీ భయపడలేదని అన్నారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా అలాంటిదేనని దుయ్యబట్టారు. "ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ విషయంలో నన్ను విచారణకు పిలిచారు. నేను వెళ్తాను. నేను అడుగుతాను. మా ప్రభుత్వం ఏం తప్పు చేసిందో, అసలు ఎక్కడ తప్పు జరిగిందో వాళ్ళు సమాధానం చెప్పాలి. గత రెండేళ్లుగా ఒక సీరియల్ లాగా లీకులు ఇస్తూ నా మీద వ్యక్తిత్వ హననం చేస్తున్న వారు ఎవరో నేను అడుగుతాను. మరి నా పరువుకు, నా ప్రతిష్టకు కలిగిన నష్టానికి ఎవడు బాధ్యుడు? రేవంత్ రెడ్డి బాధ్యుడా? ఈ లీకులు ఇచ్చిన పోలీసోళ్ళు బాధ్యులా? రాసిన మీడియా వాళ్ళు బాధ్యులా? అని నేను అడుగుతా. అట్లే ఇంకో మాట కూడా నేను అడుగుతా ఇవాళ. ఇవాళ మీరు ఏ అధికారి అయినా, ఈ రాష్ట్రంలో పోలీస్ అధికారి... ఈ రోజు రాష్ట్రంలో ఫోన్లు ట్యాప్ జరగడం లేదు అని చెప్తాడా కెమెరా ముందుకు వచ్చి చెప్పే ఒక్క పోలీసువోడు ఉన్నాడా? డీజీపీ శివధర్ రెడ్డి ముందుకు వస్తాడా? ఐజీ ఇంటెలిజెన్స్ ముందుకు వస్తాడా? కమిషనర్ సజ్జనార్ ముందుకు వస్తాడా?" అని ప్రశ్నించారు. "2015లో మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో మా ఎమ్మెల్యేని ఒకరిని కొనడానికి ఒక దొంగ 50 లక్షల రూపాయల బ్యాగుతో వచ్చి దొరికిండు. దొరికిన తర్వాత ఆ దొంగ మీద ఏమన్నా నిఘా పెట్టిండ్రేమో పోలీసులు మాకేం తెలుసు? మాకేం సంబంధం? పోలీసులు, దొంగలు వాళ్లకు వాళ్లకు సంబంధం ఉంటది మాకేం సంబంధం? మధ్యలో రాజకీయ నాయకత్వానికి. ఇవాళ వాస్తవం ఏంది? 2015లో ఏ దొంగనైతే దొరికిండో 50 లక్షల రూపాయలతో అడ్డంగా రాష్ట్రం మొత్తం చూస్తుండగా ఆ దొంగ ముఖ్యమంత్రి అయి కూర్చున్నాడు. మిగతా వాళ్ళు కూడా నా లెక్కనే రాజకీయ నాయకులందరూ దొంగ పనులు చేస్తారు, మిగతా వాళ్లకు కూడా నా లాగానే బురద అంటించాలి, వాళ్ళను బద్నామ్ చేయాలి. అందుకే విచారణకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తా ఉన్నాడు." అని తీవ్ర ఆరోపణలు చేశారు.

**దండుపాళ్యం బ్యాచ్**

కేబినెట్ పూర్తిగా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కేటీఆర్ ఆరోపించారు. వారి దోపిడీని అడ్డుకుంటున్నామని తమపై కక్ష కట్టారని విమర్శించారు. "మూడు రోజుల కింద హరీష్‌రావు ఒక ప్రెస్ మీట్ పెట్టినారు. సింగరేణి కాలరీస్ ఏదైతే ఉన్నదో అక్కడ వేల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగింది. దానిలో ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి. ఈ మొత్తం స్కామ్ చేసింది రేవంత్ రెడ్డి బావమరిదే అని హరీష్ రావు గారు ఆధారాలతో సహా ప్రభుత్వానికి కూడా సింగరేణిలో 49 శాతం వాటా ఉన్నది. కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి కాబట్టి ఆయనన్నా స్పందిస్తాడేమో, ఈ దొంగలను పట్టుకుంటాడేమోఅని. రేవంత్ రెడ్డి ఆయన దొంగ కాబట్టి, అడ్డంగా దొరికిన దొంగ కాబట్టి, ఇంకా దొంగ పనులు చేస్తూనే ఉన్నాడు. ఇవాళ ఒక్క దొంగ లేదు ఈ రాష్ట్రంలో, దండుపాళ్యం ముఠా లెక్క.. క్యాబినెట్‌లో ఎవరైతే ఉన్నారో అందరూ అందినకాడికి దోచుకొనే స్కీమ్ లో భాగంగా ఈరోజు వాళ్ళు దోచుకుంటున్నారు. ఆ దోపిడీని మేము బయట పెడుతుంటే వాళ్లకు ఎక్కడ లేనీ మంట" అని ఆరోపించారు. తప్పు చేసినవాడు భయపడతాడు, తప్పు చేయనోళ్లు ఎవరికీ భయపడరు అని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి కాదు ఆయన జేజమ్మ కూడా భయపడే సమస్య లేదన్నారు. "ముమ్మాటికి ఒక్కటి మాత్రం పక్కా. ఈ కేసు ఇంతటితో మేము వదిలిపెట్టం. నా క్యారెక్టర్‌ను బద్నాం చేసిన బాధ్యులైన రేవంత్ రెడ్డిని, ఆయన తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది పోలీసులను, ఎవరైతే ఉన్నారో ఆయన తొత్తులుగా ఆయన అడుగులకు మడుగులొత్తుతూ పని చేస్తున్నారో వాళ్ళని నేను కూడా వదిలిపెట్టను." అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

### ఎప్పుడంటే అప్పుడు వస్తా

"మీరు ఎన్నిసార్లు పిలిచినా వస్తాం. చట్టాన్ని గౌరవించే పౌరులం, తప్పకుండా వస్తాం. మేము తప్పు చేయలేదు, చేయలేదన్న మాటనే చెప్తాం. మీరు ఎన్ని రకాల డైవర్షన్ గేమ్ లాడినా మేము మాత్రం అర్జునుడి కన్ను ఎట్లయితే ఆనాడు తన గురి మీదే ఉందో, అట్లే మా గురి మొత్తం కూడా ఈ ప్రభుత్వ అసమర్థత మీద, మీ అవినీతి మీద, మీరు ప్రజలకి ఇచ్చిన ఎగ్గొడుతున్న హామీల మీద ఉంటది.'' అని కేటీఆర్ అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి, ఎగవేతల రేవంత్ రెడ్డిగా ఎట్లా మారిపోయాడో అన్న దాని మీద.. 420 హామీలు ఇచ్చి ఇప్పటివరకు నాలుగు హామీలు కూడా నెరవేర్చకుండా ఎట్లా చేస్తున్నాడో ఎండగడుతూనే ఉంటామని, 100% వదిలిపెట్టకుండా ప్రాణం పోయేదాకా పోరాడుతూనే ఉంటామన్నారు. ఎవరికీ భయపడకుండా ఎవరికీ తలవంచకుండా నిఖార్సైన తెలంగాణ బిడ్డలుగా కేసీఆర్ సైనికులుగా, కేసీఆర్ ని తిరిగి ముఖ్యమంత్రి చేసేదాకా మేమందరం కలిసికట్టుగా పనిచేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇక్కడ కేటీఆర్.. అక్కడ మిథున్

మొదటిపేజీ తరువాయి

సెగలు పుట్టిస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కామ్ రాజకీయల్లో కిక్కు తెప్పిస్తోంది. ఈ కేసుల్లో కూడా కీలక నేతలైన కేటీఆర్, మిథున్ రెడ్డి విచారణ ఎదుర్కొన్నారు. వివిధ కోణాల్లో దర్యాప్తు అధికారుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఒకే రోజు వేర్వేరు కేసుల్లో ఇద్దరు కీలక నేతలు విచారణకు హాజరుకావడంపై రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఏపీలో మిథున్ రెడ్డి విచారణ పూర్తయితే.. 6.20 గంటలకు కేటీఆర్ విచారణ ముగిసింది. సుమారు 7 గంటల పాటు వారిని దర్యాప్తు సంస్థలు విచారించాయి.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్**

తెలంగాణ రాజకీయాలను మలుపు తిప్పిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే రాజకీయ నాయకులను ప్రశ్నించిన సిట్ ఇప్పుడు కీలక నేతలపై ఫోకస్ పెట్టింది. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించే మాజీ మంత్రి హరీష్‌రావు పిలిచి విచారించారు. ఆయన్ని బాధితుడిగానే విచారించామని పోలీసులు చెబుతున్నారు. హరీష్‌రావును పిలిచి విచారించిన విషయాలపై చర్చ జరుగుతున్న సందర్భంగానే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు. కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడంతో సిట్ దూకుడు పెంచిందనే ప్రచారం మొదలైంది. ఈ కేసు అంతా కేటీఆర్, కేసీఆర్ చుట్టే తిరిగింది. వీళ్లిద్దరే తమ ఫోన్‌లు ట్యాప్ చేశారని బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. చివరకు కేసీఆర్ కుమార్తె కవిత కూడా తన భర్త ఫోన్ ట్యాప్ అయ్యిందని అన్నారు. అయితే చేసింది ఎవరూ అనేది మాత్రం ఆమె చెప్పలేదు. అందుకే కేటీఆర్, కేసీఆర్ చుట్టూ తిరుగుతున్ కేసులో ఇప్పుడు కేటీఆర్‌ను విచారణకు పిలవడం ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు వివిధ వర్గాలను విచారించగా వచ్చిన సమాచారం, నేతలు ఇచ్చిన సమాచారం, సిట్ సేకరించిన సమాచారం ఆధారంగా ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ సాధారణ విషయమని, ఇది పోలీసులే చేస్తారని తమకు సంబంధం లేదని కేటీఆర్ చెబుతున్నారు. ఇందులో పిలవాల్సి వస్తే ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్‌రెడ్డిని విచారించాలని సవాల్ చేశారు. తమలాంటి వారిని కేవలం కక్ష సాధింపులో భాగంగా విచారిస్తున్నారే తప్ప విషయం లేదని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తామని చెప్పుకొచ్చారు. కొంతమంది వ్యక్తులు డబ్బులు పట్టుకొని ప్రభుత్వాలను కూలుస్తామని చెప్పి తిరుగుతున్న టైంలో అధికారులు వారిపై నిఘా పెట్టి ఉండొచ్చని కూడా అన్నారు. హరీష్‌రావు మాదిరిగానే అడిగిందే అడిగి గంటలతరబడి కూర్చోబెట్టి పంపేస్తారని అంతకు మించి ఏం చేయలేరని చెప్పుకొచ్చారు.

**నిన్న సాయి రెడ్డి.. నేడు మిథున్ రెడ్డి**

వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి, లిక్కర్ స్కామ్‌లో పేర్లు ఉన్న వారిపై ఈడీ ఫోకస్ చేసింది. ఇందులో వచ్చిన డబ్బులను





పన్నులు ఎగ్గొట్టేందుకు సూట్‌కేస్ కంపెనీలతో విదేశాలకు తరలించాలని నిర్ధారించుకున్న ఈడీ ఇప్పుడు ఒక్కొక్కర్ని పిలిచి విచారిస్తోంది. గురువారం వైసీపీ మాజీ లీడర్ విజయసాయి రెడ్డిని ప్రశ్నించింది. శుక్రవారం వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని విచారించారు. ఈ కేసులో కూడా ఎలాంటి కుంభకోణం లేదని వైసీపీ గట్టిగానే వాదిస్తోంది. కానీ ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దూకుడుగా ఉంటే, ఈడీ అదే స్పీడ్‌తో ఒక్కొక్కర్ని పిలిచి విచారిస్తోంది. ఇప్పటికే సిట్ కీలక నేతలను అరెస్టు చేసింది. వారిలో కొందరు జైల్లో ఉన్నారు. మరికొందరు బెయిల్‌పై బయటకు వచ్చారు. మిథున్ రెడ్డి కూడా జైలుకు వెళ్లి వచ్చారు. ఇప్పుడు ఈడీ విచారణ ఎదుర్కొన్నారు. మిథున్ రెడ్డి కంటే ఒక రోజు ముందగానే విచారణకు హాజరైన వైసీపీ మాజీ లీడర్ సాయి రెడ్డి కీలక సమాచారం ఈడీ అధికారులకు ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా రాజ్‌కసిరెడ్డిదేనని అన్నారు. చాలా డబ్బులు చేతులు మారాయని కూడా వాంగ్మూలం ఇచ్చినట్టు ప్రచారంలో ఉంది. సాయిరెడ్డితోపాటు మిగతా వారు ఇచ్చిన వాంగ్మూలాలు ఆధారంగానే మిథున్ రెడ్డిని సుదీర్ఘంగా విచారించారు. ఇలా ఒకే రోజు పొలిటికల్ హీట్ పెంచేంలా ఇద్దరు నేతలు విచారణకు హాజరవ్వడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

# మేం ఊరుకోం..

- **సప్త సముద్రాల్లో అవతల దాక్కున్నా లాక్కొస్తాం**
- **పోలీసు అధికారులకు హరీష్‌రావు వార్నింగ్**


**హైదరాబాద్, (ప్రజాస్వరం):**




తెలంగాణలో కక్ష పూరిత రాజకీయాలు నడుస్తున్నాయని ఇందులో అధికారులు పావులుగా మారుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. ఎవర్నీ వదిలి పెట్టబోమన్నారు. శ్రుతిమించి ప్రవర్తిస్తున్న అధికారులు భవిష్యత్‌లో ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చారు. దావోస్‌లో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వచ్చే కాలంలో కేసుల్లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నాం తర్వాత ఎవరూ ఏం చేయలేరనే ధీమా వద్దని కూడా చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత సప్త సముద్రాల అవతల దాక్కున్నా లాక్కొచ్చి చట్టం ముందు నిలబెడతామని సీరియస్ అయ్యారు. కేటీఆర్‌తో సిట్ కార్యాలయం వరకు వచ్చిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. పోలీసు అధికారులు, ప్రభుత్వాధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు సూచించారు. వాటిని మీరితే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అండగా ఉండవచ్చేమో కానీ రేపటి రోజున కచ్చితంగా ఇంతకింతా అనుభవిస్తారని అన్నారు. అప్పుడు సొంత డబ్బులు పెట్టి కేసులు వాదించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. తమపై చాలా కాలం నుంచి దుష్ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో పోలీసులు చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు జరుగుతున్నదంతా కేవలం రాజకీయ కక్ష సాధింపేనని హరీష్ అభిప్రాయపడ్డారు. వివిధ స్కామ్‌లలో ఇరుక్కున్న ప్రభుత్వ పెద్దలు వాటి నుంచి ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికే విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని విధాలుగా వేధించినా తమ పోరాటం మాత్రం ఆపేది లేదని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు.

# రాధాకిషన్ మిడిల్ ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి



కేటీఆర్ ఆన్సర్ ఇవ్వకుండా అంతా అధికారులే చూసుకున్నారంటూ దాట వేసేందుకు ప్రయత్నించారు. దీంతో సిట్ టీం.. వెంటనే రాధాకిషన్ రావును విచారణకు పిలిచింది. రాధాకిషన్ రావు చెప్పిన కొన్ని విషయాలపై వీరిద్దరిని ఎదురెదురుగా కూర్చుండబెట్టి ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఇలా ఆధారాలు దగ్గర పెట్టి మరీ కేటీఆర్‌ను విచారించారు. సడన్‌గా మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుని రప్పించడంపై అంతా చర్చగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కోసం శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు మాజీ మంత్రి కేటీఆర్. తొలుత కేటీఆర్ స్టేషన్ లోపలికి వెళ్లగానే కాసేపు కూర్చోబెట్టారు. చేతిలో కొన్ని పేపర్స్ కేటీఆర్ తీసుకెళ్లారు. పావు గంట తర్వాత విచారణ చేస్తున్న గది వద్దకు ఆయన్ని తీసుకెళ్లారు అధికారులు.

జాయింట్ సీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరిలతోపాటు ఐదుగురు అధికారులు కలిసి విచారణ చేశారు. రెడీ చేసిన ప్రత్యేక ప్రశ్నలను దగ్గరపెట్టి ఆయన్ని విచారించారు. 2023 ఏడాదిలో బీఆర్ఎస్‌కి భారీగా విరాళాలు ఎలా వచ్చాయి? వ్యాపారవేత్తల నుంచి తీసుకున్న ఎలక్టోరల్ బాండ్స్ వెనుక ఏం జరిగింది? వ్యాపారవేత్తలు ఎందుకు మీపై ఫిర్యాదు చేశారనే కోణంలో విచారణ చేశారు.

**కేటీఆర్- రాధా కిషన్‌రావులను దగ్గర పెట్టి విచారణ**

ఈ వ్యవహారం గురించి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మీకేం తెలుసు? ఎన్నికలకు ముందు దాదాపు వేలాది ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారు? ప్రైవేటు ఛానెల్ ఎండీ అకౌంట్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌కి డబ్బులు ఎందుకొచ్చాయి? రాజకీయంఆర్థికంగా లబ్ది కోసమే ఫోన్ ట్యాప్ చేశారా? గతంలో రాధాకిషన్‌రావు చెప్పిన రికార్డులు, ఛాటింగులకు సంబంధించిన డేటాను దగ్గర పెట్టి విచారణ చేసినట్లు తెలుస్తోంది. కొన్ని ప్రశ్నలకు అధికారులు చూసుకున్నారని తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. 2023 ఎన్నికల కంటే ముందు చాలా కేసులు సంబంధించిన డైరెక్షన్ కేటీఆర్ నుంచి వచ్చినట్టు సిట్ అధికారుల వద్ద సమాచారం ఉంది. మునుగోడు ఎన్నికల సమయంలో రైడ్స్ చేసి కొన్ని కోట్లు స్వాధీనం చేసుకుంది టాస్క్‌ఫోర్స్. దానిపై కూడా ప్రశ్నలు సంధించినట్టు సమాచారం.

**రాధాకిషన్ రావు.. రండి**


పలు ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు ఇవ్వకుండా దాటవేస్తుండటంతో.. దాదాపు గంటన్నర విచారణ తర్వాత సిట్ టీం.. మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు సమాచారం ఇచ్చి పిలిపించారు. ఆయనతో కలిపి కేటీఆర్ ను విచారించారు.



# ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్–2026 సర్వే కొనసాగింపు

**బూర్గంపాడు జనవరి 23(ప్రజాస్వరం):**

ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్-2026లో భాగంగా అంతరం అడవి కౌలురు నార్త్ బీట్‌లో శుక్రవారం ఫీల్డ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్లోత్‌బేర్, బైసన్, సాంబార్ డీర్ తదితర వన్యప్రాణుల సంచారానికి సంబంధించిన పాదముద్రలు, ఇతర సూచక గుర్తులు గుర్తించినట్లు ఎఫ్ఆర్‌వో తేజస్విని తెలిపారు. సర్వేలో భాగంగా ఫోటోలు సేకరించామని, వన్యప్రాణుల ఉనికి, నివాస పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కొనసాగుతోందన్నారు. వన సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ఈ సర్వే కీలకమని అధికారులు పేర్కొన్నారు.



# ముల్కనూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులు

- **సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య గారి చొరవ**


**చిగురుమామిడి , జనవరి 23 (ప్రజాస్వరం):**

ముల్కనూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య, ఆధ్వర్యంలో ప్రైవేట్ లేబర్లతో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. డ్రైనేజీల క్లీన్ చేయడం, చెత్త తొలగింపు, పరిసరాల శుభ్రత వంటి పనులు నిరంతరంగా నిర్వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాభివృద్ధి అంటే మాటల్లో కాదు... చేతల్లో చూపిస్తున్న సర్పంచ్ గారికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# క్లాసిక్ ఢాబా పై దాడి అద్దాలు ధ్వంసం...

**తూప్రాన్ జనవరి 22 (ప్రజా స్వరం )**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కళ్ళ కాల్ శివారులో వారిలో గల క్లాసిక్ ధాబాపై కొందరు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది మనోహరాబాద్ గ్రామస్తులు టి స్టాల్ లో సెల్ఫ్ సర్వీస్ ఉండగా సర్వే చేయాలంటూ బెదిరించి స్టాల్ పై దాడి చేసి వ్యక్తి ని కొట్టారు అంతటి తో ఆగకుండా ధాబాలో ఉన్నా చొరబడి అద్దాలు , ఫర్నిచర్ ధ్వంసం చేశారు .పోలీసులు రంగంలోకి దిగి దాడి చేసిన వారిని అక్కడి నుంచి చేదారగొట్టారు. ధాబా యాజమాన్యం పై దాడి చేసిన వ్యక్తుల పై చాటరీత్యా చర్యలు తెగిసుకొని నష్ట పరిహారం ఇప్పించాలబి పోలీస్ లను డాబా యజమానులు కోరారు.

# బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా గోలి సంతోష్.

- **ఆర్థిక సహాయం అందజేసిన గోలి సంతోష్.**

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డులో బిఆర్ఎస్ కార్యకర్త ముస్తఫా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మానవసేవే మాధవసేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నిరుపేద కుటుంబాలకు నా వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అన్నారు



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

- **వేలూరు లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు.**

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):**

వర్గల్ మండలం వేలూరులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు శ్రీ నూతన గౌడ సంఘం ఎక్సక్యూటివ్ మెంబర్ గుండుకాడి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు సర్పంచ్ ఎల్లమ్మ, ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాల వేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళర్పించారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ కటక్ లోని ఒక సంపన్న కుటుంబంలో జన్మించారు. అయన భారత దేశం యొక్క గొప్ప స్వాతంత్ర్య సమరయోడు సాయుధ పోరాటం ద్వారా అంగ్లేయులను భారత దేశం నుండి తరిమి కొట్టవచ్చునని అయన నమ్మి సిద్ధాంతం ఉన్నా వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు మాజీ జడ్పీటీసీ రామచంద్రం

- **గణేష్‌పల్లి చౌరస్తాలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు**

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు అని మాజీ జడ్పీటీసీ రామచంద్రం అన్నారు, శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మర్కుక్ మండలం గణేష్‌పల్లి చౌరస్తాలో సర్పంచ్ రామరాజు, ఉప సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎంబరి రామ చంద్రం,సర్పంచ్ రామరాజు, మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహానాయకుడని, ఆయన ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశభక్తి,త్యాగం, క్రమశిక్షణ విలువలను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు,కనకయ్య, ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి, అంగడి కిష్టాపూర్ సర్పంచ్ కొండల్ రెడ్డి నరసన్నపేట సర్పంచ్ ,బాలనర్సయ్య,ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, చెబర్తి ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరామ్, టీచర్ రామకృష్ణా రెడ్డి,నాయకులు తుమ్మ కృష్ణ, బొగ్గుల రామచంద్రం, మల్లేశం,గుడాల శేఖర్,సుధాకర్, పోయిల ఆంజనేయులు, బాలకృష్ణ,యువకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతున్న మోడీసర్కార్

- **కేంద్రం నిధులు తగ్గించి పని దినాలు పెంచడం ఎలా సాధ్యం**
- **మహాత్మ గాంధీ పేరు తొలగింపు రాజకీయ రాక్షస క్రీడ**
- **పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి**
- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 23 (ప్రజాస్వరం)**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుతూ, పని దినాల పెంపు పేరు చెప్పి నిధులు తగ్గించి ఉపాధి కూలీల కడుపులో మట్టి కొడుతున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల విమర్శించారు బోథ్ మండలంలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ పరిధిలోని కండిగుట్ట వద్ద ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలపై భారం పెంచుతూ, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి, సాంకేతికత పేరుతో నిధులు నిలుపుదల చేస్తూ పలు రకాలుగా కూలీలపై భారాన్ని పెంచుతున్నారని, నూతన చట్టంలో డిమాండ్ రహిత పని విధానాన్ని, అధికారులు గ్రామాలలో పనులు సూచించడాన్ని, ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద మార్చడం అంటే పార్లమెంట్ కు సంబంధం లేకుండా ఇష్టారితిన మార్పులు చేర్పులు చేసే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందని లోపలను సవరించాలని డిమాండ్ చేశారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుండి రాజకీయ దురుద్దేశం గానే మహాత్మా గాంధీ పేరును, ఉపాధి చట్టానికి తూట్లు పోలుస్తూ రాజకీయ రాక్షసక్రీడను బిజెపి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు రాజకీయ సైద్ధాంతిక అవగాహన భావజాలాల పేరిట పేద బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాయడం మంచిది కాదని, ఉపాధి హామీ చట్టాన్ని సవరించే వరకు, పాత పద్ధతిలో కొనసాగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# అంగన్వాడీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రిలకు శ్రీమంతం

**తూప్రాన్ జనవరి 23( ప్రజా స్వరం )**
**పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వసంత పంచమిని పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ స్వామీలను అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సెంటర్ లో చిన్నారుల తోపాటు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు అంగన్వాడి టీచర్ల స్వర్ణలత, లావణ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో పశువుల కు చికిత్స......

**తూప్రాన్ జనవరి 23( ప్రజా స్వరం)**
**పూర్ణ రాజు ప్రతి నిధి**

మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారం తో ఉచిత పశువైద్య శిబిరం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి వెంకటయ్య మాట్లడుతూ గర్భకోశ వ్యాధి గ్రహస్థ పశువులకు చికిత్స లు చేయించుకోవాలని సూచించారు.పశువు కు సంతానం అయ్యిన 90 రోజులలో ఎద లక్షణాలు గమనించి గోపాలమిత్రులచే కృత్రిమ గర్భ ధారణ చేయించుకోవాలని, అలాగే సెక్స్ సోర్టెడ్ సెమిన్ వాడడం వలన 90శాతం ఆడ దూడలు పుడతాయని పాడిరైతులకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మా గ్రామం లో ఇలాంటి పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేసి పశువు లకు చికిత్స లు చేసి, ఉచితంగా మందులు పంపిణి చేసినందుకు పశు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో VAS డాక్టర్ లక్ష్మి , ఉప సర్పంచ్ స్వామి, LSA రమేష్ , VA లింగ మూర్తి,ప్రభుదాస్ VA,DLDA సూపరవైజర్ సత్యనారాయణ గోపాలమిత్రులు రామస్వామి,అశోక్,శ్రీనివాస్,చంద్రశేఖర్ OS కృష్ణ మరియు పాడిరైతులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

**జగదేవ్ పూర్ :జనవరి 23,(ప్రజాస్వరం)**

జగదేవ్ పూర్ మండలం మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు వసంత పంచమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ..విద్యా దేవత అయిన సరస్వతీ దేవి జన్మదినంగా భావిస్తారు అలాగే చిన్న పిల్లలకు విద్యను ప్రారంభించడానికి (ఓనమాలు దిద్దించడానికి) ఇది అత్యంత శుభప్రదమైన రోజుగా భావిస్తారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు , యువత ,పూర్వ విద్యార్థులు నరేష్ ,ఉప్పలయ్య,సతీష్ పాల్గొన్నారు.



# పటాన్ చెరు –అమీన్ పూర్ లో 9 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**పటాన్ చెరు, జనవరి 23(ప్రజా స్వరం)**

టాన్ చెరు, అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అమీన్ పూర్ సర్కిల్, పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు అందించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్తగా ఏర్పడిన బొల్లారం, అమీన్ పూర్, తెల్లాపూర్, ముత్తంగి, జేపీ కాలనీ, బీరంగూడ డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించిన ఎమ్మెల్యే, మంజూరైన పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 27న భారతి నగర్, రామచంద్రపురం, 28న పటాన్ చెరు డివిజన్ పరిధిలో 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అదనపు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, ఏఈలు సునీల్, శివ, దివ్యతేజ, లావణ్య, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ చీరల పంపిణీ..

**తూప్రాన్ జనవరి 23 (ప్రజాస్వరం )**
**పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ మున్సిపాలిటీ లోని పదో వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ వార్డ్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి. మాట్లాడుతూ పదో వార్డులో రేషన్ కార్డులు ఉన్న ప్రతి మహిళ లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరల్ని పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శంకర్ గౌడ్ రవి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు




## పెన్షన్ ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం......

**తూప్రాన్.జనవరి 23 (ప్రజా స్వరం)**
**పూర్ణరాజు గౌడ్ ప్రతి నిధి**

పెన్షన్ తీసుకోకుండానే చనిపోతానేమో అనుకున్న పాంబండ ఎల్లమ్మ కళ్ళలో సంతోషం కన్పించింది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల పదో వార్డు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పంబండ ఎల్లమ్మ భర్త గత రెండున్నర సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది కానీ ఇప్పటివరకు పెన్షన్ రాలేదు విషయం తెలుసుకున్న శ్రీకాంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్స రెడ్డి అన్న గారి దృష్టికి మరియు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి విషయం వివరించడంతో కొద్దిరోజుల వ్యవధిలో పెన్షన్ మంజూరు అయింది ఈరోజు తనకు పెన్షన్ డబ్బులు తీసుకొని పెన్షన్ చూస్తానో లేదో అనుకున్న అని కన్నీటి పర్యంతం అయింది పెన్షన్ తీసుకున్న ఆనందంతో శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసింది ఎల్లమ్మకు పెన్షన్ మంజూరు చేయించి ఈరోజు పెన్షన్ డబ్బులు 2000 అందజేసినందుకు గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు,

## పంచమి పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం

**మాసాయిపేట్ జనవరి 23 ప్రజాస్వరం**

మండలోనివసంతి పంచమి పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవడం జరుగుతుందని సర్పంచ్ కృష్ణారెడ్డి అన్నారు మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గ్రామంలోని వేద పండితుల మధ్య మంత్రాచారణలతో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని దీవించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి ఎమ్మార్వో జ్ఞానజ్యోతి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఉపసర్పంచ్ పసుల వెంకటేష్ మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ మాజీ సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నరసింహం వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం...

**చిన్న శంకరంపేట జనవరి 23 (ప్రజాస్వరం )**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో ఐదు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన విద్యార్థులకు వసంత పంచమి పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో అక్షరాల దిద్దించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వసంత పంచమి సరస్వతి మాత పుట్టినరోజు పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్, పాలకవర్గ సభ్యులు పోగుల రాజు, స్వరూప, నవదీప్ రెడ్డి తోపాటు అంగన్వాడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.








## ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన..

- **తహసిల్దార్ గ్రేస్ బాయి**

**నార్సింగి, జనవరి 23 ( ప్రజా స్వరం )**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో, మండలం లోని అన్ని పంచాయతీలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ గ్రేస్ బాయి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రేస్ బాయి, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ ఓటు వేయడం ప్రతి పౌరుని భాధ్యత అని, ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని అన్నారు. ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని సరైన విధంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా, డబ్బులకు ప్రలోభ పడకుండా, కుల, మత, భాషా పరమైన ప్రభావానికి లోను కాకుండా నిర్భయంగా ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, ఆర్ ఐ శ్రీధర్, మేఘన, ఎమ్ఎన్ఓ రామకృష్ణా, పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, స్వామి పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రస్వతీ శిశు మందిర్ లో ఘనంగా వసంత పంచమి
## సామూహిక అక్షరాభ్యాస వేడుకలు

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 23 (ప్రజాస్వరం):-**


ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేద పండితులతో హోమం నిర్వహించి చిన్నారులకు సామూహిక అక్షర శ్రీకారం చేయించారు.ముఖ్య వక్తగా పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ బొడ్డు బోజన్న గారు మాట్లాడుతూ సరస్వతీ అమ్మవారి జన్మదినమైన ఈ వసంత పంచమి రోజున బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఈ రోజే విద్యా బుద్దులు నేర్చుకొనుటకు శ్రీకారం పొందారని ఇలాంటి ప్రత్యేకమైన పుణ్య దినాన అక్షరాభ్యాసం చేయించు కొన్న వారికి విద్యా బుద్దులు సరస్వతీ దేవి కృపా,కటాక్షాలు పొందుతారని అన్నారు.వేద మంత్రాలతో హోమము నిర్వహించిన అనంతరం 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు వేద పండితులు గౌతమ్ దేశ్ పాండే గారు అక్షరాభ్యాసం చేశారు.35 మంది చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఆధ్యాత్మికవేత్త మిట్టపల్లి శంకరయ్య,పాఠశాల కమిటీ సభ్యులు రాజేందర్,సుదర్శన్, ప్రధానాచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు భారతి,ఉషా రాణి,సుజాత,మంజుల,శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడుల్లో.. ప్రైవేటుకు దీటుగా బోధన

**నిజాంపేట, జనవరి.23( ప్రజాస్వరం )**

ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కాంగ్రెస్ నాయకులు రంగా రాజాకిషన్ అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం రోజున వసంత పంచమిని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ అందజేసి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతి మాత విగ్రహానికి పూలతో అలంకరించి పూజల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ బడుల్లో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, బ్యాగరి రాజేష్ బొజ్జ భాస్కర్ గౌడ్, రంగ శేఖర్, రంగ కృష్ణ తదితరులు ఉన్నారు.



## చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం
## 5 ఎకరాల్లో డంపింగ్ యార్డ్

**పటాన్ చెరు, జనవరి 23(ప్రజా స్వరం)**

అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిళ్ల పరిధిలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్‌కు అధికారులు చెత్త డంపింగ్ సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బల్దియా పరిధిలో మొత్తం తొమ్మిది డివిజన్ల చెత్త డంపింగ్ కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. భూమి కేటాయింపు వచ్చే వరకు చెత్త నిర్వహణను ప్రస్తుతం రాంకీ సంస్థ ద్వారానే కొనసాగించేలా జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను కోరినట్లు తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలో చెత్త డంపింగ్ మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారమే లక్ష్యమని చెప్పారు. ఈ సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వసంత పంచమి సందర్భంగా
## అంగన్వాడీ పాఠశాలల్లో అక్షరాభ్యాసం

**దౌల్తాబాద్ జనవరి 23( ప్రజాస్వరం):**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోనిసురంపల్లి గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యకు అధిదేవత అయిన సరస్వతి దేవిని పూజించి సంప్రదాయబద్ధంగా పిల్లలకు అక్షర పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి భాస్కర్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్న వయసులోనే విద్యకు శుభారంభం చేయడం వల్ల భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చని వారు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలల్లో కూడా వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు వసంత పంచమి ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యారంభానికి ఇది శుభదినమని పేర్కొన్నారు. చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.







## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

• **మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు.**

**రామాయంపేట. జనవరి. 23( ప్రజాస్వరం)**

మెదక్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే రోహిత్ రావు పర్యటించారు. స్థానిక రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాలు, మున్సిపాలిటీకి సంబంధించిన సుమారు 41 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమ కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ, మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం స్థానికంగా నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆసుపత్రిని ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి, మండల వ్యవసాయ అధికారి రాజు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, మాజీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పిట్ల ప్రకాష్, ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానెగల రాములు, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, ప్రగతి ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, సుతార్ పల్లి సర్పంచ్ మద్దూరి సునీల్, రాజేందర్ గుప్తా.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు...

**చిన్న శంకరంపేట జనవరి 23 ( ప్రజాస్వరం )**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులను జైహింద్ నినాదంతో ప్రజలను ఉత్తేజ పరిచారని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహా గొప్ప వ్యక్తి అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు, ఘనంగా నిర్వహించడం జరిగింది స్వాతంత్ర ఉద్యమాన్ని ఉరవత లోగించి అహింస మార్గం కాకుండా పోరాటంతోనే స్వాతంత్రం వస్తుందని నమ్మి పోరాటాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆజాద్ హింద్ అనే సంస్థను స్థాపించి జైహింద్ అనే నినాదం తీసుకువచ్చి జపాన్, రష్యా, సింగపూర్, వంటి దేశాలలో తిరిగి అక్కడి జైల్లో ఉన్న భారతీయులను తీసుకువచ్చి అజాద్ హింద్ అనే సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ బిజెపి మండల అధ్యక్షులు రాజు, వెంకట్ గౌడ్, బలరాంరెడ్డి, శ్రీమన్నారాయణ, అశోక్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



## మైత్రి ఫౌండేషన్‌తో సామూహిక అక్షరాభ్యాసాలు

**గుమ్మడిదల, జనవరి 23(ప్రజా స్వరం)**

వసంత పంచమి సందర్భంగా గుమ్మడిదల ప్రాథమిక పాఠశాలలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా జరిగాయి. ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి మౌనిక ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులతో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సరస్వతీ మాత పూజ చేసి చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అనంతరం పలక, బలపం వంటి అక్షరాభ్యాస పూజ సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, మాద నర్సింలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# విద్యాధారి క్షేత్రంలో వసంత పంచమి...

- **స్వర్ణ కిరీటంతో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ విద్యాధరి**
- **60 వేలకు పైగా తరలివచ్చిన భక్తజనం**
- **6 వేలకు పైగా చిన్నారులకు అక్షర స్వీకారాలు**

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):-**

తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం శ్రీ వసంత పంచమి వైభవం నెలకొంది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి స్వామి వారి చేతులమీదుగా ఉత్సవానికి అంకురార్పణ జరగగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అమ్మవారి పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దివ్యదర్శనం తదితర వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక వైభవం సంతరించుకోగా, 60 వేలకు మందికి పైగా భక్తులు శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సముదాయం భక్తులతో పోటెత్తగా, అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ముఖ్యంగా అమ్మవారి సన్నిధిలో 6 వేలకు పైగా



అక్షర స్వీకారాలు జరగగా, చదువుల తల్లి స్వర్ణ కిరీటంతో భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ చేతులమీదుగా వేద విద్యార్థులకు జయ పట్టా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ



డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. మహోత్సవాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఏసిపి నర్సింలు, సీఐ రవిరాజు, ఎస్సై కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





## రాజరాజేశ్వరి కంటి ఆసుపత్రి ప్రారంభించడం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు.

**రామాయంపేట. జనవరి. 23 ( ప్రజాస్వరం )**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వర కంటి ఆసుపత్రికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారికి హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక అవసరాలు అనుగుణంగా రామయంపేటలో కంటి ఆస్పత్రిని ప్రారంభించడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర కంటి ఆసుపత్రి డాక్టర్లు ప్రదీప్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, మాజీ కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,దేమే యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పిట్ల ప్రకాష్, ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానెగల రాములు, ప్రగతి ధర్మారం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,సుతార్ పల్లి సర్పంచ్ మద్దూరి సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### బొల్లారం నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు
## వివేక్ వెంకటస్వామికి సన్మానం

**బొల్లారం, జనవరి 23(ప్రజా స్వరం)**

జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి బొల్లారం డివిజన్ నుంచి మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎన్ఎస్ఆర్ గార్డెన్లో జరిగిన ఈ సమావేశానికి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజు హాజరయ్యారు. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు వీరిని ఘనంగా సన్మానించారు. పార్టీ శ్రేణులకు మంత్రి వివేక్ మున్సిపల్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తూ, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ పాలనలు చేసిన మోసాలు, అవినీతిని ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, లక్ష్మా రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, రాజ్ గోపాల్, వెంకటయ్య, చక్రపాణి, భాస్కర్, బషీర్, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ లో చేరిన సంగాయపల్లి సర్పంచ్ గంగాధర్..

**చిన్న శంకరంపేట జనవరి 23 ( ప్రజాస్వరం )**




చిన్న శంకరంపేట మండలం సంగయ్య పల్లి గ్రామ సర్పంచ్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, గ్రామపంచాయతీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గంగాధర్ తో పాటు ఆరుగురు వార్డు సభ్యులు కృష్ణ కుమార్ నాగరాజు ప్రభాకర్ యాదగిరి నవీన్ లు ఎన్నికల్లో గెలుపొందారు, నేడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ నిధులు కేటాయించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సంగయిపల్లి సర్పంచ్ గంగాధర్, మాందాపూర్ తాండ సర్పంచ్ అశోక్ నాయక్, తో పాటు తోట కృష్ణ, కర్నే కుమార్, నాగరాజు, ప్రభాకర్, యాదగిరి, నవీన్, రాజిరెడ్డి, మనోజ్ కుమార్, తిగుళ్ల బిక్షపతి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

• **ముఖ్య కార్యకర్తల సమావేశం**

**పటాన్‌చెరు, జనవరి 23(ప్రజా స్వరం)**

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గుమ్మడిదల, గడ్డ పోతారం మున్సిపాలిటీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను బలంగా ముందుకు తీసుకెళ్లడమే పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, గాలి అనిల్ కుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999